# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 158 | వరంగల్ | శనివారం, 07 మార్చి 2026 | పేజీలు : 02




# ఆగుతూ.. సాగుతూ..!

## నత్తనడకన పాలకుర్తి రిజర్వాయర్ పనులు

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** దేవాదుల మూడో దశలో పాలకుర్తి రిజర్వాయర్ నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయి. సుమారు రూ.1000 కోట్లతో చేపట్టిన ఈ జలాశయ నిర్మాణ పనులు సంవత్సరాలుగా నత్తనడకన సాగుతున్నాయి. ఆగుతూ సాగుతూ ఉన్నాయి. ప్రభుత్వాలు మారుతున్న.. గుత్తేదారులు మారుతున్న.. నిర్మాణ పనులు మాత్రం పూర్తి కావడం లేదు. పనుల్లో సరైన పురోగతి కూడా లేదు. రిజర్వాయర్ పూర్తి కాకపోవడంతో సుమారు 12 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. ఇప్పటికైనా పూర్తి చేయాలని రైతులకు కోరుతున్నారు. దశాబ్దాల సాగున్నటికలను సహకారం చేయాలని వేడుకుంటున్నారు.




## ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అత్యంత కీలకం

- ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా


2




## 'విరోష్' జంటకు సీఎం అశీస్సులు

వివాహబంధంతో ఒక్కటైన సినీ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక దంపతులవు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా సీఎం నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, పాలకుర్తి శాణి :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల పరిసరాలు పరి శుభ్రం గా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉపాధ్యాయులను ఆదేశించారు. బచ్చన్నపేట మండల కేంద్ర పరిధిలో గల కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కిచెన్ ను సందర్శించి.. కూరగాయలు తాజా గా ఉన్నాయా లేదా అని అలాగే...వంట సరుకుల నాణ్యతను, గుడ్లను నీటిలో వేసి వాటి నాణ్యతను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.







# ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అత్యంత కీలకం

- ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, పాలకుర్తి వాణి :** ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని స్టేషన్ ఘన్‌పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగం గా.. శుక్రవారం లింగాల ఘణపురంలో ప్రాధమిక ఆరోగ్యం కేంద్రంలో వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మల్లిఖార్జురావు ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డిసిపి రాజమహేంద్రనాయక్ లతో కలిసి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి లాంఛనంగా ప్రారంభించారు. జనగామ జిల్లాను ధాన్యం దిగుబడిలో, నీటి పారుదల రంగంలో, విద్య, వైద్యం తో పాటు ఉపాధి అవకాశాల్లో మరింత ముందుకు తీసుకుపోలని అన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి, గోపిరామ్, డిపిహెచ్ ఎస్, డా. నరేందర్ శర్మ, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శివకుమార్, స్థానిక సర్పంచ్ లావణ్య, మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కల్లుగీత కార్మికుడి ఆదుకోవాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రం చెందిన కమ్మగాని అనిల్ తాడిచెట్టు పడి త్రీవ గాయాలయ్యాయి. వృత్తిలో భాగంగా కల్లుగీత కార్మికుడు అనిల్ తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారి పడటంతో బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జనగాం ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. తాడి చెట్లను పడిన అనిల్ ను ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సాయం అందించాలని కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కోరారు. ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న అనిల్ ను కేజీ కేస్ మండల అధ్యక్షులు కమ్మగాని పరశురాములు గౌడు, కమ్మగాని నాగన్న గౌడు, కమ్మగాని శ్రీకాంత్ గౌడు, బండి రాజు గౌడు, వద్లకొండ నాగన్న గౌడు పరామర్శించారు.

# నేరాల నివారణపై మహిళలకు అవగాహన

**హనుమకొండ, పాలకుర్తి వాణి:** సిపి సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వుల మేర సిసిపిఎస్ ఎసిపి కలకోట గిరి కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై బి. శివకుమార్, హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస్, శివకుమార్ కానిస్టేబుల్ సంయుక్తంగా ఓ కార్యక్రమం చేపట్టారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సెల్ఫోన్లో సోషల్ మీడియా, హోం జాబ్ పేరు మీద ఫేక్ అకౌంట్లో, ఫేక్ వాట్సాప్ తో జరుగుచున్న నేరాలను నిరోధించడంపై సూచనలు సలహాలు ఇచ్చారు. చెన్నై షాపింగ్ మాల్ లో సుమారుగా 75 మంది మహిళలకు సైబర్ నేరాలు, ఫ్రాడ్ ఆర్థిక నేరాలపై అవగాహన కల్పించారు.



# మసీద్‌లో ఇఫ్తార్ విందు

**జనగామ, పాలకుర్తి వాణి :** ప్రముఖ న్యాయవాది, ముస్లిం డెవలప్మెంట్ కమిటీ జిల్లా అధ్యక్షుడు జమాల్ షరీఫ్ గారి ఆధ్వర్యంలో జనగామలోని జామియా మసీద్‌లో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి, కౌన్సిలర్లు లోకమంత్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, జనగామ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి మసి ఉర్ రహమాన్, ముస్తహిదుద్దీన్, అజారుద్దీన్, జహీరుద్దీన్, అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# శాతాపురంలో వైద్య శిబిరం

పాలకుర్తి, పాలకుర్తి వాణి: గ్రామీణ పేదలకు వైద్య సేవలు అందించేందుకు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాతాపురం సర్పంచ్ లోనే శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. శుక్రవారం మండలంలోని శాతాపురంలో హైదరాబాద్ సూరారం కు చెందిన మల్లారెడ్డి నారాయణరెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. మారుజోడు శంకర్ ప్రోత్సాహంతో శాతాపురం ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఉచిత వైద్య సేవలో 120 మంది పాల్గొన్నారు. వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, కంటి పరీక్షతోపాటు వివిధ సమస్యలతో బాధపడుచున్న 30 మందిని ఉచితంగా ఆపరేషన్ చేసేందుకు ఆసుపత్రికి రెఫర్ చేశామని తెలిపారు. మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి జనరల్ సర్జన్ డాక్టర్ శ్రేయ, జనరల్ మెడిసిన్ డాక్టర్ సాయి దివ్య, బి ఎం ఎం ఎస్ డాక్టర్ శ్రేయ, నర్సింగ్ స్టాఫ్ దేవదాస్, లావణ్య లతోపాటు ఉప సర్పంచ్ పసులాది యాకయ్య, పంచాయతీ కార్యదర్శి కట్ల రాజు, మాజీ ఉపసర్పంచ్ మారుజోడు సంతోష్, వార్డు సభ్యులు వల్లపు రాజు, నాయకులు ఏలూరి యాకన్న, బొందుగుల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** జడ్పీ హెచ్ఎస్ పాలకుర్తి పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి అధ్యక్షతన విద్యార్థులు ఉపాధ్యాయులుగా అవతారమెత్తి పాఠాలు బోధించారు. బడి నిర్వహణ కార్యక్రమాలు చేపట్టారు. HMగా గిరిగాని సిరి చందన, కలెక్టర్ గా లావుడ్య పావని, DEOగా హలవత్ నవీన్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గా యారా లిఖిత, మండల విద్యాశాఖ అధికారిగా నిఖిల్, ఆర్జేడిగా మహేందర్ లు వ్యవహరించారు. రమేష్, బలరాం నాయక్, మధు తదితరులు పాల్గొన్నారు.




# నిధులు రావు.. పనులు పూర్తికావు..!

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని బమ్మెరలో పర్యాటకాభివృద్ధి పనులు పూర్తికావడం లేదు. 2017లో మొదలై ఇప్పటికీ పూర్తి కావడం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. ఆగుతూ సాగుతూనే ఉన్నాయి. 2017లో రూ.7.50 కోట్ల నిధులు మంజూరైనప్పటికీ.. నిర్మాణాల్లో మాత్రం ఆశించిన మేర పురోగతి కనిపించడం లేదు. కొన్ని నిర్మాణాలు పూర్తయినప్పటికీ.. స్మారక విడిది భవనాలతో పాటు అక్షరాభ్యాస కేంద్రం తదితర నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయి. నిధులు సకాలంలో రాకపోవడంతోనే పనుల్లో ఆలస్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఓ అధికారిని వివరణ కోరగా పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341